ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 21
మే 2024 , పేజీలు 06




## పంచాయతీలకు నిధులు లేవు

- ఆర్థిక సంఘం నిధులకు మంగళం - పల్లెలకు ప్రభుత్వం మొండిచేయి. భారంగా తాగునీటి నిర్వహణ - సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి - అప్పు తెచ్చి పనులు చేస్తున్న పీఎస్‌లు - గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు పడకేశాయి

2 లో

## జిల్లాలో సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మే సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో జరగనున్న ఎస్. ఎస్. సి., ఇంటర్మీడియట్, పాలిసెట్ సప్లిమెంటరీ పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్.పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్ లతో కలిసి జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 వేయి 200 మంది విద్యార్థులు, విద్యార్థులు ఎస్. ఎస్. సి. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందు కొరకు ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాల, సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరువాయి..2లో

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాటు పూర్తి

**నిర్మల్,మే 20, సూర్య మేజర్ న్యూస్**



ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి జాదవ్ పరశు రాం సోమవారం తెలిపారు. ఈనెల 24 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు జరుగుతాయన్నారు.

## సప్లమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మే 20, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్, ఎస్.ఎస్.సి. సప్లమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్, పోలీసు, పంచాయతీ, రెవెన్యూ, తపాలా, రవాణా, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులతో సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సప్లమెంట్ పరీక్షలను ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9 గం.ల నుండి 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30 గం.ల నుండి 5.30 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరువాయి..2లో

జర్నలిస్టును బెదిరించిన అక్రమార్కుని పై

## హత్య నేరం కింద కేసు నమోదు చేయాలి:

### - టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య

**నిర్మల్ ప్రతినిధి ,మే 20, సూర్య మేజర్ న్యూస్**



సారంగాపూర్ మండలానికి చెందిన ఓ ప్రముఖ దినపత్రిక జర్నలిస్ట్ లక్ష్మినారాయనను బెదిరించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య అన్నారు. సోమవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టుపై కొందరు అక్రమార్కులు దాడులు, బెదిరింపులకు గురి చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. వాస్తవాలను రాస్తూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న అధికారులు సరిగా స్పందించకపోవడం పట్ల ఈరోజు జర్నలిస్టుపై దాడులు జరుగుతున్నాయని అధికారులు కూడా ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్తలు రాసిన రిపోర్టర్‌ల పై దాడులు,బెదిరింపులకు గురిచేసిన వారిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి న్యాయం చేయాలని అన్నారు. నిజాయితీగా వార్తలు వ్రాస్తుంటే అవి చూసి తట్టుకోలేక ఇటువంటి బెదిరింపులు చెయ్యడం సరైన పద్ధతి కాదని అన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించేలా అవగాహన కార్యక్రమాలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



3లో

సూర్య



### సప్లమెంటరీ పరీక్షలను

# పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రథమ సంవత్సరం పరీక్షలకు 4 వేల 510 మంది జనరల్, 402 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 2 వేల 5 మంది జనరల్, 383 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల కమిటీలతో పాటు 1 ఫ్లయింగ్, 2 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గం?ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల / 11 గం.ల వరకు ఎస్.ఎస్.సి. పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు 704 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, 1 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, ప్రశ్నాపత్రాల తరలింపు పోలీసు అధికారుల బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ నుండి అర్హత కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని, తపాలా శాఖ పరిధిలో రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షకు అవసరమైన సామాగ్రిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్,




పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షా కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేయాలని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో సమయానుకూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఎలాంటి అస్వస్థతకు గురికాకుండా అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, ఆరోగ్య కార్యకర్తలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, నిరంతర ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సి.ఐ.అశోక్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, జిల్లా విద్య, తపాలా, బి.ఎస్.ఎస్.ఎల్., ఆర్.టి.సి., విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నిధులు లేవు

**- ఆర్థిక సంఘం నిధులకు మంగళం - పల్లెలకు ప్రభుత్వం మొండిచేయి. భారంగా తాగునీటి నిర్వహణ - సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి.. అప్పు తెచ్చి పనులు చేస్తున్న పీఎస్‌లు - గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు పడకేశాయి**

**బోథ్ ,మే 19 ,సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీలకు నిధులు లేక..కాంగ్రెస్ ప్రభుత్వం పైసా విడుదల చేయక పోవటంతో, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు పడకేశాయి.కనీసం పారిశుద్ధ్య సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితికి పంచాయతీలు చేరాయి. వేతనాలు అందక చిన్న ఉద్యోగులు అలమటిస్తున్నారు. సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి ఏర్పడిందని,అప్పు తెచ్చి పనులు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు, చెబుతున్నారు. ఒకవైపు పాలకవర్గాలు లేక, ఇంకోవైపు నిధులు లేక పంచాయతీలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ప్రభుత్వం నెలకు రూ.230 కోట్ల చొప్పున పంచాయతీలకు నిధులు విడుదల చేసేది. గ్రామ పంచాయతీలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చి,ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శిని నియమించింది గత కేసీఆర్ ప్రభుత్వం. గ్రామానికి ట్రాక్టర్, రోడ్ల వెంబడి మొక్కలు నాటడం, చెత్తను సేకరించటం, డంపింగ్ షెడ్ నిర్మాణం చేపట్టారు. కేంద్ర నిధులతో సమానంగా నిధులను విడుదల చేయడంతో అనేక పంచాయతీలు జాతీయస్థాయి అవార్డు సాధించాయి. జనరల్ ఫండ్ నిధులను కరెంటు బిల్లులకు చెల్లించాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తేవడంతో వాటికే ఆ నిధులు సరిపోతున్నాయని స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి నిర్వహణ బాధ్యత పంచాయతీలదే అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంతో గత 2, 3 నెలలుగా పంచాయతీలు తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. వాటి నిర్వహణ ఖర్చులకూ తమ జేబుల్లో నుంచి పెట్టాల్సి వస్తున్నదని కార్యదర్శులు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయటం లేదని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు వచ్చి పరిష్కారం కాకపోతే తమకు మెమోలను జారీ చేస్తున్నారని, కానీ నిధుల గురించి మాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి ఉన్న ట్రాక్టర్‌లో డీజిల్ పోయటానికీ డబ్బులు లేని దుస్థితి నెలకొన్నదని, గ్రామాల్లో చెత్త ఎత్తిపోయటానికి కష్టం అవుతున్నదని వెల్లడించారు. తమ పరిస్థితి కక్కలేక మింగలేక అన్నట్టు తయారైందని పేర్కొంటున్నారు.




## జిల్లాలో సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి..**

జూన్ 3 వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలను ఈ నెల 24 నుండి జూన్ 3వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ప్రథమ సంవత్సరం 1వేయి938,ద్వితీయ సంవత్సరం 1 వేయి 51 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందు కొరకు జిల్లాలోని ఆసిఫాబాద్ లో 2, కాగజ్‌నగర్‌లో 2,జైనూర్,తిర్యాణి,రెబ్బెన,కౌటాల,వాంకిడి, కెరమెరి,సిర్పూర్(యు)లలో ఒక్కొక్క పరీక్ష కేంద్రం చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 24న జరగనున్న పాలిసెట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేయాలని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో సమయానుకూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఎలాంటి అస్వస్థతకు గురికాకుండా అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఆరోగ్య కార్యకర్తలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని,పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖలఅధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డి క్యాటగిరి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత దిశగా చర్యలు

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మే సూర్య మేజర్ న్యూస్**

డి కేటగిరి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్ తహసిల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే, ఎన్నికల పర్యవేక్షకులు మధుకర్, ఎన్నికల ఉప తహసిల్దార్ జితేందర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా వేర్ హౌస్ నుండి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములో గల సి & డి క్యాటగిరి స్ట్రాంగ్ రూమ్ కు డి క్యాటగిరి ఈ. వి. ఎం. ఏం లను తరలించి భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వేర్ హౌస్ నుండి డి కేటగిరి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలని తరలించి భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట,ఏప్రిల్ 20, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మండల అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. మంగళవారం రోజున ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు కొండాపూర్, మందమర్రి ఫిడర్ లలో మరమత్తులు నిర్వహిస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగనుందని, కావున వినియోగదారులు సహకరించగలరని ఆమె కోరారు.

## మున్సిపల్ చైర్మన్ కు ఆహ్వాన పత్రిక అందజేత

**నిర్మల్ ప్రతినిధి ,మే 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 22 నుండి జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవ, కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌కు సోమవారం ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేసారు. ఇందులో ఆలయ చైర్మన్ మహేష్, ధర్మకర్తలు ఏలేటి ప్రీతం రెడ్డి, పూదరి శివ కుమార్, గుమ్ముల నర్సయ్య, దమ్మ మహేష్ తదితరులున్నారు.



## రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించేలా అవగాహన కార్యక్రమాలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20మే సూర్య మేజర్ న్యూస్**

ప్రయాణంలో ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సకాలంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని



సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరం ఎస్. పి. సురేష్ కుమార్ తో కలిసి జిల్లా రవాణా శాఖ, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, మున్సిపల్, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత చర్యల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలో బ్లాక్ స్పాట్ జాబితాలో ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో విచారణ జరిపి బ్లాక్ స్పాట్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పశువులు రోడ్లపైకి రాకుండా సంబంధిత పశు యజమానులకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ వినియోగం, కార్లు, ఇతర వాహనాలలో సీట్ బెల్ట్ ధరించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్పీడ్ బ్రేకర్లు, మూల మలుపులు, ప్రమాద ప్రాంతాలు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రోడ్లు అనుసంధాన ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, ఆటోలు, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారికి తక్షణమే వైద్య సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వినియోగంపై ప్రజలకు వివరించాలని, కేజ్ వీల్స్ తో రహదారులపై వాహనాలు నడవకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాసంస్థలలో వయస్సు పరిమితి ఉంచకుండా వాహనాలు నడపరాదని, వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని విద్యార్థులకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రతినెల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఎస్. పి. మాట్లాడుతూ వివిధ శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్ టి సి బస్సులు, లారీలు, ఇతర రవాణా వాహనాలు నడిపే సమయంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లాలో 2021లో 68, 2022లో 57, 2023లో 70 ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలలో 450 మంది దాకా మృతి చెందారని, జిల్లాలో 45 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, జాతీయ రహదారుల శాఖ అధికారుల సమన్వయంతో ఆయా ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ శక్తి భవనాన్ని

## ఖాళీ చేయాలని తాసిల్దార్ కు వినతి

### - శ్రీ శక్తి భవనాన్ని 2నెలల కోసం తీసుకొని 4సంవత్సరాలయిన తాసిల్దార్ కార్యాలయం తిరిగి ఇవ్వడం లేదు



**తలమడుగు,20మే,సూర్య మేజర్ న్యూస్ :**

2019 లో తలమడుగు మండల తాసిల్దార్ కార్యాలయం శిథిల అవస్థకు చేరడంతో రెండు నెలల పాటు తాసిల్దార్ కార్యాలయాన్ని బాగు చేస్తారని అప్పటివరకు తలమడుగు మండల కేంద్రంలో గల వసుంధర మండల సమైక్య శ్రీ శక్తి భవనం వాడుకోవాలని అప్పటి జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశానుసారం శ్రీ శక్తి భవనాన్ని ఇవ్వడం జరిగింది. కానీ దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ తాసిల్దార్ కార్యాలయం శ్రీ శక్తి భవనం నుంచి వెళ్లకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా స్త్రీల కోసం ఉపయోగపడే సమావేశాలు ఏర్పాటు చేయడానికి భవనం లేనందున స్త్రీల అభివృద్ధి వెనుకపడే అవకాశం ఉందని మండల అధ్యక్షురాలు జుగ్నక్ ప్రేమల ఆధ్వర్యంలో మహిళ సంఘాలు సమైక్య సంఘాల మహిళలు సోమవారం రోజు తలమడుగు తాసిల్దార్ రాజ్ మోహన్ కు శ్రీ శక్తి భవనాన్ని ఖాళీ చేయాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.మండల అధ్యక్షురాలు జుగ్నక్ ప్రేమల మాట్లాడుతూ మండల సమైక్య లో 28 గ్రామ సంఘాలు 690 స్వయం సహాయక సంఘాలు 7442 సంఘ సభ్యులు ఉంటారు. మండల సమైక్య సమావేశం ప్రతి రెండు నెలలకోసారి సమైక్య సిబ్బంది పనితీరుపై, బ్యాంకు లింకేజీలపై, శ్రీనిధి, అంతర్గత అప్పులు, సిఐఎఫ్ పై, రికవరీలపై, 19 వ్యవసాయ ఉత్పత్తి రకాల మహిళ సంఘాల పురోగతి, 10 పశు ఉత్పత్తి రకాల మహిళ సంఘాల పురోగతి. సంఘాల పుస్తక నిర్వాహణపై సమీక్ష సమావేశాలు అదేవిధంగా సంఘ సభ్యులకు పుస్తక నిర్వహణ కొత్తగా చేపట్టే కార్యక్రమాలపై శిక్షణ సమావేశాలు శ్రీ శక్తి భవనంలో నిర్వహిస్తారు. కానీ అది చాలా రోజుల నుంచి స్థలం సరిగ్గా సరిపోక మహిళలకు వచ్చిన వారి కోసం టాయిలెట్లు మరుగుదొడ్లు శ్రీ శక్తి భవనంలోనే ఉండటంతో మహిళలు నానఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు.గతంలో కూడా ఖాళీ చేయాలని తాసిల్దార్లకు వినతి పత్రం అందజేసిన ఎలాంటి ఉలుకు పలుకు లేదు ఇప్పటికైనా మహిళ సంఘాలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తూ పై విషయాలను గమనించి శ్రీ శక్తి భవనాన్ని ఖాళీ చేయాలని మండల సమైక్య మహిళలంతా కోరడం జరిగింది. మహిళలతోపాటు మండల ఏపిఎం స్వామి ఉన్నారు.

### సభ్యత్వం కల్పించాలని

## అధికారులకు వినతి

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని గీత పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిశ్ సంగ్వాన్ కు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు పలువురు వినతిపత్రం అందించారు. గీతా పారిశ్రామిక సహకార సంఘంలో కొందరు వ్యక్తులు పేద గౌడ కులస్తులకు సభ్యత్వం కల్పించకుండా 15 సంవత్సరాల నుంచి వేధిస్తున్నారని విన్నవించారు. నాగుల నారాయణ గౌడ్, రాజా గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, కృష్ణ గౌడ్ ఉన్నారు.



## పాఠశాలలు పున:ప్రారంభం అయ్యేలోగా మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మే సూర్య మేజర్ న్యూస్**

2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, ఐ. కె. పి. ఎ. పి. ఎం.లు, ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ. లు, పాఠశాలలను సముదాయం ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల అభివృద్ధి పనులు, ఏకరూప దుస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో తరగతులు ప్రారంభం అయ్యేలోగా పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తు పనులను గ్రామ సమైక్య సంఘాల సభ్యుల సహకారంతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలలు పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దిస్తులు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా దుస్తుల తయారీ కొరకు 78 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు ఆయా కేంద్రాలను పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన పనులలో కూలీల హాజరు శాతాన్ని పెంపొందించి పనులు త్వరగా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఐ.కె.పి. ఏ.పి.ఎం లు, ఉపాధి హామీ పథకం ఏ పి ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**

పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ ఛైర్మన్ గంట ఈశ్వర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రియదర్శినినగర్ కాలనీలో డ్రైనేజీల్లో చెత్తచెదారం పేరుకుపోయిందని కాలనీ వాసులు ఛైర్మన్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన కాలనీలో పర్యటించి పారిశుద్ధ్యపనులుచేపట్టాలనిమున్సిపల్ అధికారులకు ఆదేశించారు. త్వరలోనే కాలనీలో పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు.



సూర్య

మంగళవారం 21 మే 2024

ప్రభుత్వ పథకాలను

# క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**





**మంచిర్యాల,మే 20, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమాభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. కేంద్ర సర్వీసులకు చెందిన వివిధ శాఖల సహాయ విభాగాల అధికారులకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో "విలేజ్ అటాచ్మెంట్ మాడ్యూల్" అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా సంక్షేమాధికారి కె.చిన్నయ్య, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? అనిత, జిల్లా వ్యవసాయ అధికారి కల్పనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ వరకు కేంద్ర సర్వీసులకు చెందిన సహాయ విభాగాల అధికారులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వారికి కేటాయించిన గ్రామాలలో పర్యటించి అమలు చేయబడుతున్న వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని, ఇందు కొరకు వారికి సహాయంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును, లబ్దిదారులకు అందుతున్న పథకాలను నిశితంగా పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో అమలు చేయబడుతున్న వివిధ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ పౌర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**వాంకిడి, మే 20,సూర్య మేజర్ న్యూస్,**

ఈ నెల 23న బుద్ధ పౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెల్కర్ పిలు నిచ్చారు. సోమవారం ఆయన



విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అంబేద్కర్ యువజన సంఘాలు, సిద్ధార్థ యువజన సంఘాలు, రమాబాయి మహిళా మండలి సంఘ సభ్యులు, బౌద్ధ బాంధవులు పెద్దయెత్తున ముందుకు వచ్చి 2586వ బుద్ధ పౌర్ణిమ వేడుకలను పవిత్రంగా నిర్వహించాలని కోరారు. బౌద్ధ విహారాలు, అంబేద్కర్ కూడలిల వద్ద పంచశీల, నీలి జెండాలతో ముస్తాబు చేయాలని, అలాగే సాయంత్రం కొవ్వొత్తులతో శాంతి ర్యాలి. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బౌద్ధ సంఘం నాయకులు ఉప్రె వినేష్ ఇస్తారి, తిరుపతి, టేమాజీ, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత నిరంతర కార్యక్రమం

**- ఎస్.ఐ.ఈ.టి. రాష్ట్ర ఇన్చార్జ్ డా. రవికాంతారావు**

**మంచిర్యాల,మే 20, సూర్య మేజర్ న్యూస్ :**

నిరక్షరాస్యత నిర్మూలన కొరకు ప్రభుత్వం చేపట్టిన అక్షరాస్యత



కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, అక్షరాస్యతా శాతాన్ని పెంపొందించేలా కృషి చేయాలని ఎస్.ఐ.ఈ.టి. రాష్ట్ర ఇన్చార్జ్ డా? రవికాంతారావు అన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ, సఖి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా కన్నెపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.ఈ.టి. రాష్ట్ర ఇన్చార్జ్ అధికారి మాట్లాడుతూ అక్షరాస్యత కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాలలో అక్షరాస్యత నేర్పడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, మహిళలు కుట్టు శిక్షణ పొందుతూ వయోజనులకు చదువు నేర్పడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. మహిళలు చదువు నేర్చుకుంటే కుటుంబంతో పాటు సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, తాము నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలల్లో చదువుకుంటున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులు కూడా నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని జిల్లాకు 100 శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి సత్యనారాయణమూర్తి, మండల బ్యాంక్ అధికారి గురుస్వామి, సఖి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బండ శాంకరి, డి.ఆర్.పి.లు, సువర్ణ, ఆర్. ప్రకాశం, సుందిళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మే సూర్య మేజర్ న్యూస్**

2024-25 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద రెసిడెన్షియల్, నాన్-రెసిడెన్షియల్ ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకంలో జిల్లాకు 78 సీట్లు కేటాయించగా 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 38, 5వ తరగతి (రెసిడెన్షియల్)లో 40 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, పుట్టిన తేదీ ధృవపత్రాలు (మీ-సేవా ద్వారా జారీ చేయబడినవి), ఆధార్ కార్డు, 3 పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలను దరఖాస్తుకు (5వ తరగతిలో ప్రవేశం కొరకు అభ్యర్థులు 4వ తరగతి ఉత్తీర్ణులై దరఖాస్తుతో గత సంవత్సరం మార్కుల జాబితా, బోనఫైడ్ జతపరచవలసి ఉంటుంది) జతపరిచి జూన్ 7వ తేదీ సాయంత్రం 5 గం?ల లోగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించాలని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ ఆదాయం సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, 1వ తరగతిలో ప్రవేశం కొరకు అభ్యర్థులు జూన్ 1, 2018 నుండి 31 మే, 2019 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఈ అవకాశాన్ని షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ - సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**మంచిర్యాల టౌన్,మే 20, సూర్య మేజర్ న్యూస్ :**



2024-25 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు 3, 5, 8 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరానికి గాను జిల్లాకు 41 సీట్లు కేటాయించగా 3వ తరగతిలో 21 సీట్లు, 5వ తరగతిలో 10 సీట్లు, 8వ తరగతిలో 10 సీట్లు ఉన్నాయని, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 6వ తేదీ లోగా సంబంధిత ధృవపత్రాలు జతచేసి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలు మించి ఉండరాదని, జూన్ 12వ తేదీన అభ్యర్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో బోనఫైడ్, సంబంధిత తహశిల్దార్చే జారీ చేయబడిన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు జతచేసి దరఖాస్తులు నిర్ణీత గడువులోగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**ముధోల్, మే20,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రానికి చెందిన కోట్ల మాధవ్ (35) అనే



వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సాయికిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు గత కొన్ని రోజుల క్రితం ధోబీ గల్లీలో కొత్త ఇల్లు కట్టుకున్నాడు. దీని కోసం అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో రాజ్ వీర్

**నేరడిగొండ, మే 20, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బుద్దికొండ గ్రామంలో ఉన్న నర్సరీలను ఎంపీడీవో రాజ్ వీర్ పరిశీలించారు వేసవికాలం సందర్భంగా మొక్కలు ఎండిపోకుండా నీటిని సక్రమంగా పట్టాలని మొక్కలకు ఎండ తగలనీయకుండా గ్రీన్ నెట్ లను కట్టాలని కలుపు మొక్కలు తీసివేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ వీర్ ఏపీఓ వసంత్ ఉన్నారు.



విద్యా సంవత్సరం ప్రారంభంలోగా

# పాఠశాలలను సిద్ధం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**



**మంచిర్యాల ప్రతినిధి,మే 20, సూర్య మేజర్ న్యూస్ :**
2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లిలోని అమ్మ ఆదర్శ పాఠశాల, గుడిపేటలోని ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, తరగతులు ప్రారంభం అయ్యేలోగా పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తు పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలల పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారులు కుట్టు కేంద్రాలను పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

**ఖానాపూర్ రూరల్. మే 20. సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఖానాపూర్ నుండి నిర్మల్ వెళ్లడానికి కొన్ని గంటల తరబడి ప్రయాణికులు వేచి చూస్తున్నారు. విషయానికి వస్తే ఖానాపూర్ బస్టాండ్ నుండి నిర్మల్ వెళ్లే దారిలో విద్యానగర్లో చిన్న బస్సు షెల్టర్ ఉన్నది, అక్కడ ఈ ఫ్రీ బస్ లేకముందు ప్రతి ఒక్కరూ ఆనందంగా ఈ విద్యానగర్ బస్ స్టాప్ నుండి కూడా నిర్మల్కు వెళ్లేవారు. కానీ ఇప్పుడు బస్టాండ్ వెళితే గాని సీట్లు దొరకడం లేదు. దొరికిన ఒక్లీ ఆడవారికి మాత్రమే మగవారు డబ్బులు ఇచ్చి మరి ప్రయాణం చేస్తున్నారు. అయినా కానీ ఈ ఫ్రీ బస్సు వల్ల ప్రయోజనం అంతంత మాత్రంగానే ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కొంతమంది ఆడవారు అవసరం ఉన్నా లేకున్నా బస్సుల్లో ఫ్రీ కాబట్టి వెళ్తున్నారు. అలాగే ఖానాపూర్ నుండి ఇంతకుముందు నిర్మల్కు ప్రతి 15 నుండి 30 నిమిషాల మధ్యలో బస్సులు వస్తూ ఉండేవి. అలాంటివి ఇప్పుడు ప్రజలు గంటల తరబడి నిర్మల్ వెళ్లడానికి వేచి చూడాల్సిన దరిద్రం పట్టుకుంది. అలాగే విద్యానగర్ బస్ స్టాప్లో అసలు



ఆపడం లేదు. ప్రజలు విద్యానగర్ నుండి బస్టాండ్ వరకు వెళ్లడానికి ఆటో చార్జ్ 30 రూపాయలు పెట్టి మరి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. అదే ఇంకొక పది రూపాయలు అంటే 40 రూపాయలు పెట్టుకుంటే ఖానాపూర్ నుండి నిర్మల వరకు వెళ్లవచ్చు. అలాంటిది ఈ ఫ్రీ బస్ వల్ల ఇలాంటి ప్రయోజనం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఖానాపూర్ నుండి నిర్మల్కు ప్రతి 15 నుండి 20 నిమిషాలకు ఒక బస్సు ఉండాలని, ఉండేటట్టు నాయకులు చూస్తున్నారు, తప్ప ఏమీ చేయడం లేదని కనీసం ఇప్పటికైనా నాయకులు జోక్యం కలిగించుకొని ఆర్టీసీ బస్సులను పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## నిర్మల్ లో కౌన్సెలింగ్ ప్రారంభం

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ గురుకుల కళాశాలలో టి.ఎస్.ఆర్.జె.సి. సెట్ 2024 పరీక్ష ఫలితాల్లో అర్హత సాధించిన



ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు డీఈవో రవీందర్ రెడ్డి అడ్మిషన్ పత్రాలను అందించారు. ప్రిన్సిపల్ గంగా శంకర్, అధ్యాపకులు వేణుగోపాల్, దీపక్, మహేశ్, సంతోష్, తదితరులున్నారు.

## కూచిపూడి నృత్యంలో అలరించిన నిర్మల్ చిన్నారులు

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**



అన్నమాచార్య 616వ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కళా వేదికలో అన్నమయ్య నృత్య హేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి అలరించారు. జిల్లా కేంద్రానికి చెందిన కూచిపూడి డ్యాన్స్ మాస్టర్ నవ్య ఆధ్వర్యంలో గంజి ఆరాధ్య, జ్ఞానిక రెడ్డి, శ్రీ వల్య మంచి ప్రతిభ కనబరిచి అవార్డులు సొంతం చేసుకున్నారు.

## ప్రమాదకరంగా జాతీయ రహదారి

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని కడ్తాల్ బైపాస్ (సాగర్ కన్వెన్షన్ ) వద్ద జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది.నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గం రెండు వైపుల గుంతలమయమై ప్రమాదకరంగా మారింది. దీంతో ఆ రోడ్డుపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వాహన దారులు కోరారు.

## జూన్ 1 నుంచి డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలు

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**
కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గల డిగ్రీ కళాశాలల్లో 2,4,6వ సెమిస్టర్ విద్యార్థులకు జూన్ 1 నుంచి 20 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్మల్ మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేనప్పజి తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు తప్పక హాజరుకావాలని సూచించారు.



## నేడు విద్యుత్ కోత

**కెరమెరి,20మే,సూర్య మేజర్ న్యూస్**
నేడు విద్యుత్ కోత కెరమెరి మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కెరమెరి లైన్ 33 కెవి మరమ్మత్తుల దృశ్య కోత విధిస్తున్నమన్నారు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## సింగరేణి వ్యాప్తంగా గ్రాట్యుటీ చెల్లింపులో అన్యాయానికి గురి అయిన రిటైర్డ్ కార్మికులు

**- ఒక్కొక్కరికి 10 లక్షల ఏరియాస్ వెంటనే చెల్లించాలి.**
**టీ మణి రామ్ సింగ్ టి ఎన్ టి యు. సి ప్రధాన కార్యదర్శి**



**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 20 సూర్య మేజర్ న్యూస్**
కూలిండియాలో గ్రావిటీ.చట్టాలను 28 3 2018 రోజున 10 లక్షల నుండి 20 లక్షల వరకు పెంచుతూ పార్లమెంటులో ఆమోదించినారు అయితే ప్రభుత్వ ఉద్యోగులకు 11 2016 నుండి అమలు చేసినారు గ్రాటిటి చట్టంలో అధికారులకు 11, 2017 నుండి అమలు చేసినా రు కానీ కార్మికులకు ఈ మధ్యకాలంలో 20 16 నుండి 2018 మధ్యకాలంలో రిటైర్డ్ అయిన కార్మికులకు పెరిగిన గ్రాడ్యుటీని చెల్లించలేదు, దీని వలన సుమారు 3 816 మంది కార్మికులకు అన్యాయానికి గురి అయినారు గ్రాడ్యుటీ విషయంలో అన్యాయానికి గురి అయిన రూ అన్యాయానికి గురి అయిన కార్మికుల సంఖ్య డివిజన్ల వారీగా మొత్తం సింగరేణి వ్యాప్తంగా 3,816 మంది కార్మికులు అన్యాయానికి గురి అయినారు వీరికి దాదాపు ఒక్కొక్కరికి 10 లక్షల వరకు సింగరేణి యాజమాన్యం చెల్లించవలసి ఉంది కానీ గ్రాడ్యుటీ చట్టం భారతదేశంలోని ఉద్యోగులందరికీ అధికారులకు ఒకే విధంగా ఉంటుంది బొగ్గు పరిశ్రమలు అధికారులకు చెల్లించి కార్మికులకు ఇవ్వకపోవడం తీవ్ర మైన వివక్ష గత ఆరు సంవత్సరాల నుండి సింగరేణి కాలేజ్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి తరఫున అనేక దఫాలుగా రిటైర్డ్ అయిన కార్మికుల ద్వారా గనుల పైన జీఎం ఆఫీసులో సీ అండ్ ఎండి కి కూడా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది బొగ్గు పరిశ్రమలో అధికారులకు చెల్లించి కార్మికులకు ఇవ్వకపోవడం సరి అయింది కాదని వెంటనే సింగరేణి ఎదమాన్యం స్పందించి ఈ సమస్య పరిష్కరించి వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలన సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘం ప్రాతినిధ్య సంఘాలు కూడా ఈ సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపాలని లేనిపక్షంలో సింగరేణి కాలోరీస్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని జి.ఎం ఆఫీస్ లో ముందు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేస్తామని సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టిఎన్టి యూసి హెచ్చరించింది ఈ కార్యక్రమంలో పి మణిరాం సింగ్ సింగరేణి కాలేజ్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ బెల్లంపల్లి ఏరియా నాయకులు డి చంద్రమౌళి వి వెంకటస్వామి పాషా జిల్లా నాయకులు ఓ జీవరత్నం జి గంగయ్య పొంతం యాదగిరి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి హసన్ ఎస్ సదానందం బొల్లు మల్లయ్య సిహెచ్ రమేష్ ఎం నరసింహా కొత్తూరు నారాయణ ఎస్కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవుల సమ్మేళనానికి నిర్మల్ వాసి ఎంపిక

**నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్**
ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించే అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళనానికి నిర్మల్ కి చెందిన తెలంగాణ రచయితల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ ఎన్నికయ్యారు. సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించే పద్య కవులకు పట్టాభిషేకం, అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళనానికి 176 మంది అంతర్జాతీయ కవుల్లో ఆయన ఎన్నికైనట్లు తెలిపారు.

# గుర్తింపు పత్రం వచ్చేది ఎప్పుడు...

- కార్మికుల సమస్యలు తీరేది ఎప్పుడు...
- సమస్యలతో సతమతమవుతున్న కార్మికులు





మందమర్రి టౌన్, మే 20, సూర్య మేజర్ న్యూస్.

కోల్ ఇండియాలో లేని ఎన్నికలు సింగరేణిలో నిర్వహించి కార్మిక సంఘాల ఐక్యతను దెబ్బతీయడంలో యాజమాన్యం, అప్పటి ప్రభుత్వం సఫలం అయిందని చెప్పుకోవచ్చు. ఆ తర్వాత నుండి గెలిచిన సంఘాలు ప్రతిపక్ష సంఘాల పీక నొక్కడానికై కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ముందుకు కేవలం గెలిచిన సంఘాలు మాత్రమే యాజమాన్యంతో చర్చలు జరపాలనే విధంగా తమకు అనుగుణంగా మార్చుకొని ప్రతిపక్ష యూనియన్ లను కనీసం గేటు మీటింగ్లు కూడా పెట్టకుండా చేయడంలో సఫలమయ్యారు. ఇప్పటికీ సింగరేణిలో ఎన్నికలు నిర్వహించి ఐదు నెలలు కావస్తున్నా గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో కార్మికుల పలు సమస్యలు పెండింగ్లో పడుతున్నాయని ప్రతిపక్ష యూనియన్లు ఆరోపిస్తున్నాయి. గుర్తింపు పత్రం యాజమాన్యం ఇచ్చిన తేదీ నుండే అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున కాలపరిమితి సైతం ఐదు నెలలు పెరిగినట్లవుతుంది.

## ఎన్నికలపై చేసిన పోరాటం, గుర్తింపు పత్రంపై ఏది...?

టీబీజీకేఎస్ కాలపరిమితి ముగిసిందని ఎన్నికలు నిర్వహించాలని కోర్టుకు వెళ్లిన ఏఐటియుసి గుర్తింపు పత్రం కావాలని కేవలం పేపర్ స్టేట్మెంట్లకే పరిమితం అవుతున్నారు తప్ప ఎందుకు పోరాటం చేయలేదని పలువురు కార్మికులు అంటున్నారు. గుర్తింపు పత్రం యాజమాన్యం ఇవ్వకుండా అనధికారికంగా సేఫ్టీ సమావేశాలకు, ఇతర అధికార కార్యక్రమాలకు గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంగం పేరుతో ఆయా ఏరియాల్లో 2 యూనియన్లు హాజరవుతూనే ఉన్నాయి. ఒకవైపు ఏఐటియుసి నాయకులు పేపర్ స్టేట్మెంట్లలో మాత్రం గుర్తింపు పత్రం ఇవ్వకుంటే ఈ నెలలో పోరాటం చేస్తాం అంటూ ఇచ్చిన ప్రతిసారి చెబుతూనే ఉన్నారు తప్ప ఇప్పటివరకు చేసింది అయితే లేదు. కార్మిక సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న యాజమాన్యం నుండి గుర్తింపు పత్రం తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కార్మికులు కోరుకుంటున్నారు.

## రెండేళ్లకా... నాలుగేళ్లకా...?

గతంలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా గెలిచినప్పుడు రెండు సంవత్సరాల కాలపరిమితితో కూడిన గుర్తింపు పత్రాన్ని ఆలస్యంగా ఇవ్వడం జరిగింది కానీ వారి ప్రభుత్వం ఉండటం వల్ల వారు ఆ గుర్తింపు కాలాన్ని మెల్లిమెల్లిగా జరుపుకుంటూ పోతుండడం, కోవిడ్ కూడా కలిసి రావడంతో రెండేళ్ల గుర్తింపు కాస్త దాదాపు 6 సంవత్సరాలకు పెరిగినట్టయింది. ఈసారి అలా కాకూడదని రెండు ఓట్లు కావాలని, రెండు సంవత్సరాలకే గుర్తింపు కాలపరిమితి కావాలని సిఐటియు ప్రతిపాదనకు మిగిలిన సంఘాలు సైతం మద్దతు తెలపడం జరిగింది. ఇప్పటికే కేంద్ర కార్మిక శాఖ కూడా రెండు సంవత్సరాల కాలపరిమితితో సింగరేణి యాజమాన్యంకు గుర్తింపు పత్రం ఇచ్చినట్లు తెలుస్తుంది. కానీ రెండు సంవత్సరాలు కాకుండా నాలుగు సంవత్సరాలకు కావాలని ఏఐటియుసి నాయకులు పట్టుబడుతుండడంతోనే ఆలస్యం అవుతుందని ప్రతిపక్ష యూనియన్లు ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణలను ఎక్కడ కూడా ఏఐటీయూసీ నాయకత్వం ఇప్పటివరకు ఖండించలేదు. పైగా కార్మిక సమస్యలను పరిష్కరించాలన్న పట్టుదల ఉన్నప్పుడు అది రెండు సంవత్సరాలు అయితే ఏమిటి నాలుగు సంవత్సరాలు అయితే ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తక్కువ కాలపరిమితి ఉన్నప్పుడే గెలిచిన సంఘాలు కార్మిక సమస్యలను త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని పలువురు యువ కార్మికులు కోరుకుంటున్నారు. ఈ ఎన్నికల కోడ్ ముగిసే లోపైన రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం తీసుకుంటారా లేక తాము కోరుకున్న విధంగా నాలుగు సంవత్సరాలకు పట్టుబట్టి గుర్తింపు పత్రం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## గుర్తింపు పత్రం తీసుకుని కార్మిక సమస్యలు పరిష్కరించాలి - సాంబారు. వెంకటస్వామి సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు



కార్మిక సమస్యలపై ఏమాత్రం పట్టింపు ఉన్న 4సం.ల గుర్తింపుకై పట్టింపు పట్టకుండా రెండు సంవత్సరాల కాలపరిమితితో కూడిన గుర్తింపు పత్రం తీసుకొని కార్మిక సమస్యలైన అలవెన్సపై ఐటి మాఫీ, మారు పేర్లు, సొంతింటి కలతో పాటు డిపెండెంట్ల సమస్య లను పరిష్కరించాలని లేకుంటే కార్మిక క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది,

## ఏఐటియుసిని గెలిపిస్తే ఐఎన్టియుసితో దోస్తాన్ - దానెకెన రమేష్ గౌడ్ బిఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్



కార్మికుల సమస్యలపై పోరాడుతారని ఏఐటియుసి సంఘాన్ని గెలిపిస్తే, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ దోస్తీ చేసి కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా పైరవీలకే పరిమితమయ్యారనీ మండిపడ్డారు. కార్మికుల సమస్యలను విస్మరించి ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు వారి 'స్వ'లాభాల కోసం కుమ్మక్కై 60-40% అని ఇరువురు ఒక ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికలు జరిగి ఇన్ని రోజులైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు పత్రం ఇవ్వకుండా తాత్సారం చేయడం వెనుక రెండు సంఘాలు అనుకుని కావాలనే కాలయాపన చేస్తున్నారనీ అన్నారు. ఉపరితల గనులలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, వడదెబ్బకు కార్మికులు పడిపోతున్నారని, పని వేళలు మార్చాలని పలుమార్లు మొర పెట్టుకున్నప్పటికీ యాజమాన్యం స్పందించడం లేదన్నారు. పైరవీలకు పరిమితం కాకుండా కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని గెలిచిన సంఘాలకు హితవు పలికారు.

## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

కుబీర్,మే 20,సూర్య మేజర్ న్యూస్

నేటి దినపత్రిక సూర్య పేపర్లో సోమవారం వచ్చిన "కుబీర్ స్మశాన వాటికలో తప్పని తిప్పలు"శీర్షక కథనానికి స్పందించిన కుబీర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ కుబీర్ స్మశాన వాటికలో పాడైపోయిన బోరును మరమ్మత్తులు నిర్వహించి వాడుకలోకి తీసుకొచ్చారు. అంతేకాకుండా స్మశాన వాటికలో




పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల సహాయంతో తొలగించి స్మశాన వాటికను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి స్మశాన వాటికలో నెలకొని ఉన్న సమస్యలను సూర్య దినపత్రిక విలేఖరికి తెలుపగా కథనాన్ని సూర్య పేపర్ లో ప్రచురించడం జరిగింది. ఈ సందర్భంగా సాప పండరి మాట్లాడుతూ స్మశాన వాటికలో నెలకొని ఉన్న సమస్యలను దగ్గరుండి పరిష్కరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ను అభినందించారు. అంతేకాకుండా గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యల సాధనకై కృషి చేస్తున్న సాప పండరి ని కుబీర్ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు



భైంసా,మే 20,సూర్య మేజర్ న్యూస్

బైంసా మండలంలోని దేగాం గ్రామంలో సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన సభ్యులకు 55 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఇంఛార్జి ఆకుల శ్రీకాంత్, హెల్త్ డిపార్ట్ మెంట్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ కవుల సమ్మేళనానికి నిర్మల్ వాసి ఎంపిక

నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్



ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించే అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళనానికి నిర్మల్ కి చెందిన తెలంగాణ రచయితల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ ఎన్నికయ్యారు. సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించే పద్య కవులకు పట్టాభిషేకం, అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళనానికి 176 మంది అంతర్జాతీయ కవుల్లో ఆయన ఎన్నికైనట్లు తెలిపారు.

## ఏపీ రాజ్యసభ సభ్యుడిని కలిసిన ఎంపీ అభ్యర్థి

నిర్మల్ ,మే 20, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లాకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు నిరంజన్ రెడ్డి సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన చవాన్ సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాల గురించి కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట దరావత్ రవీందర్, తదితరులున్నారు.